REGD. NO. H 18

విడిప్రతి 0–25 పై.

14–6–68 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 24

దేవిశెట్టి నమ్మాళ్వారు శెట్టి
అయిర్ను – హార్డువేరు – పెయింట్సు
వ్యాపారము.
కోవూరు — నెల్లూరుజిల్లా.
మీ నూతన గృహ నిర్మాణములకు,
పశువుల కొట్టములకు ప్రఖ్యాతిచెందిన
"చార్‌మినార్"
సిమెంటురేకులు
అన్నిసైజులలోను మావద్ద లభించును.

14–6–68 శుక్రవారం నుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్‌లో
FIRE BALL-500
యౌవనులను ఉడికించే ప్రపంచ
విఖ్యాతిచెందిన అమెరికన్ చిత్రం.





# మంత్రివర్గ విస్తరణ– ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షత

"మంత్రివర్గాన్ని విస్తరించడానికి అవకాశం అవసరం ఎంతైనావుంది; కాని వలానివారిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని ఇంతవరకు నే నాలోచించలేదు"– అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి క్రితం వారం ఢిల్లీనుండి తిరిగివచ్చిన తరువాత విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారని దిన పత్రికలన్నీ ప్రకటించాయి. దీనితో మంత్రి

## పంటల విప్లవం

*ఎకరాకు 6 పుట్లు 14 తూములు ఐ.ఆర్. 8 ధాన్యం పండించిన శ్రీ వేగా రమణారెడ్డి; అంత ఎక్కువ పంట యిచ్చిన ఆతని ఐ. ఆర్. 8 పైరు.*

వర్గ విస్తరణ తప్పకుండా వుంటుందన్న అభిప్రాయం బాగా వ్యాపించింది. శాసనసభ సమావేశాలు జూలై 25 న ప్రారంభమై మూడు వారాలపాటు కొనసాగుతాయి. అవి ముగిసేలోపల ముఖ్యమంత్రి కొత్త మంత్రుల గూర్చి ప్రకటన చేస్తారని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

ముఖ్యమంత్రి ఒప్పుకున్నా ఒప్పుకొనకపోయినా, తన మంత్రివర్గంలో చేర్పులు మార్పులు చేయక తప్పని పరిస్థితిమాత్రం ఏర్పడింది. ఇప్పుడు ప్రశ్న "ఎప్పుడు" అనే కాని అసలు విస్తరణ "వుంటుందా వుండదా" అని కానేరాదు.

కాకానిగారు గన్నవరంలో దిగ్విజయం పొందిన తరువాత, ఆయనకు మంత్రి పదవి నివ్వడం అనివార్యంగా తప్పనిసరి అవుతుంది. అసలు ఈ వుపఎన్నిక రాకముందే, మంత్రివర్గంలో తనను చేర్చుకోవాలన్న అభిలాషను కాకానిగారు వ్యక్తం చేశారు. అలా చేయనందుకు కొంత అసంతృప్తికూడా ఆయనలో కలిపించింది. ఆ విషయం ఎలావున్నా ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థలో పేరుకొనిపోయిన స్తబ్దతను తొలగించడానికైనా, కాకానిగారిని గాంధీ భవనంనుండి తొలగించాలి. మరోమార్గం లేదని ముఖ్యమంత్రికి బాగాతెలుసు. కాని ఆయన స్థానంలో ఎవరిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ప్రతిష్ఠించాలనేది ఆయనకు జటిలమైన సమస్యగావుంది. యువకుడు కావాలి, తెలంగాణాకుచెందినవారు కావాలి అని ఒక ప్రచారం బయల్దేరింది. ఈమధ్య తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షుడుగా కొంతపేరు తెచ్చుకున్న చొక్కారావుగారు తాను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవి నలంకరించాలనే కోరికతో వున్నారు. అందుకే తెలంగాణాకు చెందిన వ్యక్తికి ఈసారి మర్యాద దక్కాలన్న ప్రచారంకూడా బయల్దేరిందంటారు. ఇందులో వి. బి. రాజుగారి పాత్రకూడా లేకపోలేదు. చొక్కా రావుగారి అభ్యర్థిత్వానికి అభ్యంతరం లేకపోయినట్లయితే కాకాని స్థానే చొక్కా రావు క్రితం ఏప్రిల్‌లోనే ఎన్నిక అయేవారు. ఇక ఇప్పుడు గాంధీభవనంలో నసేమిరావుండనని కాకాని చెబుతున్నారని అంటున్నారు కాబట్టి, ఆయన కాక, చొక్కారావు కాక మరొకరిని, తెలంగాణాకు చెందినవ్వటికీ, తమకు ఆమోదయోగ్యమైనవ్యక్తి కావాలంటే శీలం సిద్దారెడ్డిగారు మినహా మరొకరులేరని బ్రహ్మానందరెడ్డిగారు భావించడంలో ఆశ్చర్యమేమీలేదు. కాని ఇందుకు సిద్దారెడ్డిగారు సంసిద్ధంగాలేరు. నిజానికి ఈ రోజుల్లో ఏపనీ లేనివారే, కాంగ్రెస్ సంఘంలో కార్యనిర్వాహకులుగా వుండడానికి "గుడ్డికో మెల్లని" న్యాయంగా సమ్మతిస్తారు.

ఏం చేయాలో ఇంకా ముఖ్యమంత్రి నిర్ణయించుకోలేదు. అందుకే ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ప్రకటన జరగలేదు.

## మా హైదరాబాదు విలేఖరి

కొత్తమంత్రులగూర్చి నిర్ణయం జరగలేదు. గొట్టిపాటి బ్రహ్మయ్యగారిని శాసనపరిషత్‌నుండి పంపించి వేయాలని నిర్ణయించుకున్నా, ఆయన స్థానంలో శాసనపరిషత్ అధ్యక్షుడుగా పిడతల రంగారెడ్డిగారిని పెట్టాలా, తోట రామస్వామిగారిని పెట్టాలా నిర్ణయం జరగలేదు.

ముఖ్యమంత్రిగారు స్వభావరీత్యా తగాయిదాలంటే గిట్టనివారు. ఎవరిని కదిలిస్తే ఏమవుతుందోనన్న ఆలోచన ఆయనకెక్కువ. అందుకే నిర్ణయం తీసుకొనడంలో వీలయినంత జాగుచేస్తారు. ఆశలు వున్నవారికి గుండెదిబ్బరం హెచ్చుగా వుండాలి లేకపోతే గుండెలాగిపోవచ్చును.

——

## వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్

(5/494, శ్రీరంగరాజపురం)

స్టోన్‌హవుస్‌పేట — నెల్లూరు

నెల్లూరుజిల్లాలో ప్రప్రథమంగా తమ తమ ఆర్థికావసరములు తీర్చుకొనుటకు వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రారంభించినామని తెలియచేయుటకు చాల సంతసించుచున్నాము. ఇందు యీ క్రింద తెలుపబడిన విధముగా చీట్లుకూడ నడుపబడుచున్నవి.

| చీటి విలువ | వాయిదా కాలం | మొత్తం వాయిదాలు | కంపెనీ కమీషన్ |
|---|---|---|---|
| రూ. 10,000/- లు | నెలకు | 20 | 2% |
| రూ. 5000/- లు | ,, | 20 | 2½% |
| రూ. 2000/- లు | ,, | 20 | 3% |
| రూ. 10,000/- లు | 15 రోజులు | 20 | 2% |
| రూ. 6000/- లు | ,, | 20 | 2% |
| రూ. 5000/- లు | ,, | 20 | 2½% |
| రూ. 2000/- లు | ,, | 20 | 3% |

ఇతర వివరములకు ఆఫీసువద్ద సంప్రదించ కోరుచున్నాము. ఈఅవకాశమును అందరు వినియోగించుకొనగలరని ఆశించుచున్నాము.

—— ఇట్లు భాగస్తులు ——

బొమ్మిశెట్టి వీరభద్రయ్య, హోల్‌సేల్ క్లాత్‌మర్చంట్.
సుంకు సురేంద్రనారాయణ, ల్యాండ్‌లార్డు.
బచ్చు వెంకటరమణయ్య, ప్యాడీ అండ్ రైస్‌మర్చంట్.
చుండూరు వెంకటకృష్ణయ్య, జనరల్ మర్చంట్.
రాతికింద అచ్చయ్య, ఆటోమొబైల్స్ మర్చంటు.
సూనె సాయినాథ్, బి. ఎ., కంట్రాక్టర్–ప్యాడీ అండ్ రైస్‌మర్చంట్.
శ్రీమతి దుగ్గిశెట్టి రమాసత్యనారాయణ.

అష్టదిగ్గజములవంటి అధ్యాపకవర్గంతో - చక్కని పరికరములతో

నెల్లూరు నగరానికే వన్నెదెచ్చిన విద్యాసంస్థ

## శ్రీ జి. టి. కాలేజి

(శ్రీ గోపాల్స్ ట్యుటోరియల్)

పొగతోట (స్థాపితం : 1961) నెల్లూరు-1.

P. U. C., 7th ఫారం; మెట్రిక్; S. S. L. C.,
తరగతుల విద్యార్థులకు ఉత్తమ శిక్షణ.

**పునఃప్రారంభం : 16–6–68 తేది.**

హైస్కూల్లో చదివేవారికి, ఆఫీసులో పనిచేసేవారికి అనుకూలమగు సమయములు — హాస్టలు ఏర్పాట్లు జరుగుచున్నవి.

రండి! చేరండి - మీకునచ్చినకాలేజి! మీరుమెచ్చిన ఉపాధ్యాయులు.

–చతుర్వేదుల శ్రీరామమూర్తి - ప్రిన్సిపాల్.

